# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 17 అక్టోబర్ 2025 - శుక్రవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
ఆశ్వయుజ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:13
సూర్యాస్తమయం - సా. 5:49
తిథి - ఏకాదశి ఉ. 11:14 వరకు
తరువాత ద్వాదశి
సంస్కృత వారం - భృగు వాసరః
నక్షత్రం - మఖ మ. 1:56 వరకు
తరువాత పూర్వ ఫల్గుని(పుబ్బ)
యోగం - శుక్ల రా. 1:410 వరకు
కరణం - భాలవ ఉ. 11:14 వరకు, భాలవ ఉ. 11:14 వరకు
వర్జ్యం - రా. 10:32 నుండి రా. 12:15 వరకు
దుర్ముహూర్తం - ఉ. 8:32 నుండి ఉ. 9:19 వరకు, మ. 12:24 నుండి మ. 1:10 వరకు
రాహుకాలం - ఉ. 10:34 నుండి మ. 12:01 వరకు
యమగండం - మ. 2:55 నుండి సా. 4:22 వరకు
గుళికాకాలం - ఉ. 7:40 నుండి ఉ. 9:07 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:37 నుండి తె. 5:25 వరకు
అమృత ఘడియలు - ఉ. 11:25 నుండి మ. 1:06 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:38 నుండి మ. 12:24 వరకు


సంపుటి: 3 సంచిక: 26 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శుక్రవారం, అక్టోబర్ 17 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,






## జిఎస్టీ సంస్కరణలతో
# పేదలకు మేలు

- ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి
- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కర్నూలు,అక్టోబర్ 16:** జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూ పించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకా రణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' మిగతా2లో...



## మోడీలాంటి నేత ఉండడం
# మన అదృష్టం

- సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే...
- 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు
- కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు

**కర్నూలు, అక్టోబర్ 16:** సూపర్ జిఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మిగతా2లో...

## మీడియాకు ఎక్కి రచ్చ
# చేయవద్దు

**కొండా సురేఖకు మీనాక్షి మీనాక్షి నటరాజన్ హెచ్చరిక**



**హైదరాబాద్,అక్టోబర్16:** తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

మిగతా2లో...

# బిసి రిజర్వేషన్లపై
# వెనక్కి తగ్గేది లేదు

- న్యాయనిపుణులతో చర్చించి ముందుకు
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండో దశపై సిఎస్ ఆధ్వర్యంలో కేబినేట్ సబ్‌కమిటీ
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయలు...హాజరు కాని కొండా సురేఖ



**హైదరాబాద్,అక్టోబర్16:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల మిగతా2లో...




# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

- వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా ?
- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
- ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి
- లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జనార్ హెచ్చరిక

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను
# దర్శించుకున్న మోడీ


- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం
- పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు






# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు


- ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు
- లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, అక్టోబర్ 16:** మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావో యిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవ హరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర మిగతా2లో...

# జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

**- ఇప్పుడు ఇసికి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు**




**హైదరాబాద్,అక్టోబర్16:** జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. మిగతా2లో...




# బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం – షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం**

**పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు**

**శ్రీశైలం, అక్టోబర్ 16:** కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో



కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికా ర్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్క రించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు.లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

# బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

**న్యూఢిల్లీ: అక్టోబర్ 16:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి



విచారణ చేపట్టాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని చెప్పింది. 50 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆదేశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్‌ఎల్‌పీని కొట్టివేసింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలుపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. స్టేను ఎత్తి వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌ఎల్‌పీ వేసింది. అయితే ప్రభుత్వ వాదనలు వినడాని కంటే ముందే తమ వాదనలను కూడా పరిగణనలోకి హైకోర్టులో పిటిషనర్ మాధవరెడ్డి ఇప్పటికే కెవియట్ పిటిషన్ వేశారు.

# మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలందరూ ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ది పొందుతున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్దిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోడీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

## బిసి రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీచేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్–2 టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్–2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు.పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు. 'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశనుక్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్

**హైదరాబాద్,అక్టోబర్16:** వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు.



వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండని సూచించారు.

# ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



**టుడే తెలంగాణ న్యూస్ చివ్వేంల** పేకాట ఆడుతున్న అరుగురిని అరెస్టు చేసిన సంఘటన చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధి బీబీగూడెం శివారులో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు రైడ్ చేయగా పేకాట ఆడుతున్న వ్యక్తులు సుంకరి సైదులు,కలకోట్ల రవి, పడిదల గురువయ్య, పడిదల సైదులు, కొదమగుండ్ల నగేష్,ఏదాసు నాగయ్య లను అదుపులోకి తీసుకుని వారి నుంచి మూడు వేల రూపాయల నగదు,ఆరు ఫోన్లు స్వాధీనం చేసుకు న్నారు. వీరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని చివ్వేంల ఎస్ ఐ మహేష్ తెలిపారు.

# వెల్లుల్లిని ఇలా మొలకెత్తించి తినండి ఎన్నో లాభాలు కలుగుతాయి



వెల్లుల్లిని మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని చాలా మంది నేరుగా కూడా తింటుంటారు. వెల్లుల్లిని తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే వెల్లుల్లిని నేరుగా అలాగే కాకుండా మొలకెత్తించి కూడా తినవచ్చు. దీని వల్ల మనకు రెట్టింపు మొత్తంలో పోషకాలు లభిస్తాయి. చాలా మంది నిల్వ ఉంచిన వెల్లుల్లి రెబ్బలకు మొలకలు వస్తే పడేస్తుంటారు. అలాంటి వెల్లుల్లిని తినకూడదని అనుకుంటారు. కానీ ఇది ఇతర కూరగాయల్లా కాదు. మొలకెత్తిన వెల్లుల్లిని తింటేనే ఇంకా మనకు ఎక్కువ లాభం కలుగుతుంది. మొలకెత్తిన వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. వెల్లుల్లిని మొలకెత్తించి తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకుమొలకెత్తిన వెల్లుల్లిలో సాధారణ వెల్లుల్లి కన్నా కాస్త ఎక్కువగానే యాంటీ యాక్సిడెంట్లు ఉంటాయి. మొలకెత్తిన వెల్లుల్లిలో మెటాబొలెట్స్ అనే సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మొలకలు మొక్కలుగా మారేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఆ క్రమంలో వాటికి వ్యాపించే చీడ పీడల నుంచి మొక్కలకు రక్షణనిస్తాయి. అయితే మెటాబొలెట్స్ ఉన్న మొలకెత్తిన వెల్లుల్లిపాయల్ని తింటే మనకు కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. ప్రధానంగా పలు రకాల వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు నయం అవుతాయి. మొలకెత్తిన వెల్లుల్లిపాయల్ని తింటే రక్త నాళాల్లో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. రక్త నాళాలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

క్యాన్సర్ కణాలకు..మొలకెత్తిన వెల్లుల్లిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మొలకెత్తిన వెల్లుల్లిని తింటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. దీంతో క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా ఈ వెల్లుల్లిని తింటే చర్మ కణాలకు ఎంతో మేలు జరుగుతుంది.మన శరీరం పనిచేసేందుకు గ్లూకోజ్ అవసరం అవుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. గ్లూకోజ్ మన శరీరానికి ప్రధాన శక్తి వనరు. అయితే గ్లూకోజ్ తగినంతగా లేకపోతే మన శరీరం కొవ్వును ఇంధనంగా వాడుకుంటుంది. కానీ ఈ సమయంలో విపరీతంగా ఆకలి అవుతుంది. దీంతో మనం ఆహారం తీసుకుంటాం. తద్వారా అందులో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్‌గా మారుతాయి. తిరిగి యథావిధిగా మన శరీరానికి గ్లూకోజ్ లభిస్తుంది. అయితే శరీరం కేవలం కొవ్వును మాత్రమే ఇంధనంగా వాడుకునేలా చేసే ప్రక్రియనే కీటోజెనిక్ డైట్ అంటారు. ఈ డైట్‌లో భాగంగా మనం తినే ఆహారాల వల్ల శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగకూడదు. కానీ మనం ఆహారం తినాల్సి ఉంటుంది. వాటి వల్ల గ్లూకోజ్ పెరగకుండా చూడాలి.అయితే కీటోడైట్‌ను పాటించాలంటే మన శరీరానికి గ్లూకోజ్ లభించకూడదు. కనుక కొవ్వులు లేదా ప్రోటీన్లు ఉండే ఆహారాలనే తినాల్సి ఉంటుంది. అప్పుడే కీటోడైట్ పాటించినట్లు అవుతుంది. కీటోడైట్‌లో భాగంగా బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, పల్లీలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, గుమ్మడికాయ విత్తనాలు, అవిసె గింజలు, మాంసాహారం, కోడిగుడ్లు తినాలి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. వేపుళ్లు, చిరుతిండి, ఇతర నూనె పదార్థాలు, జంక్ ఫుడ్స్ కీటోడైట్ కిందకు రావు. కీటోడైట్‌లో భాగంగా రోజుకు 50 గ్రాముల కన్నా తక్కువ మోతాదులో పిండి పదార్థాలను తీసుకోవాలి. మిగిలిన క్యాలరీలన్నీ మనకు కొవ్వులు లేదా ప్రోటీన్ల ద్వారానే లభించాలి. అప్పుడే కీటోడైట్‌ను పాటించినట్లు అవుతుంది. చికెన్, మటన్, చేపలు, రొయ్యలు, కోడిగుడ్లు, పిండి పదార్థాలు తక్కువగా ఉండే కూరగాయలు, ఆకుకూరలు, కొబ్బరినూనె, వెన్న, నెయ్యి, చీజ్, మీగడ, ఆలివ్ ఆయిల్ వంటివన్నీ కీటోడైట్ కిందకు వస్తాయి. దీంతో శరీరం కొవ్వును ఇంధనంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు నిల్వలు ఖర్చవుతాయి. ఇది మనకు మేలు చేస్తుంది. ఇది కీటో డైట్‌లో ముఖ్య భాగం అని చెప్పవచ్చు. ఇలా కీటోడైట్‌ను పాటించాల్సి ఉంటుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. మొలకెత్తిన వెల్లుల్లిని తింటుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చిన్నారులకు తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. బుద్ధి పెరుగుతుంది. నాడులన్నీ ఉత్తేజం అవుతాయి. వారు చదువుల్లో రాణిస్తారు. అలాగే పెద్దలకు మతిమరుపు తగ్గుతుంది.ఇలా మొలకెత్తించండి.అయితే వెల్లుల్లిని ఎలా మొలకెత్తించాలి..? అని చాలా మందికి సందేహం వస్తుంది. ఇందుకు గాను చిన్న పద్ధతిని అనుసరిస్తే చాలు, వెల్లుల్లి రెబ్బలను చాలా సులభంగా మొలకెత్తించవచ్చు. అందుకు ఏం చేయాలంటే వెల్లుల్లి రెబ్బలు పూర్తిగా కలిసి ఉండే భాగాన్ని తీసుకుని వాటిని ఒక పాత్రలోని నీటిలో కేవలం వేర్లు మాత్రమే మునిగేలా పెట్టాలి. ఇలా వెల్లుల్లి ఉంచిన పాత్రను కిటికీ వద్ద లేదా కాస్త సూర్య రశ్మి తగిలేలా ఉంచాలి. దీంతో ఆ వెల్లుల్లి రెబ్బలకు మొలకలు వస్తాయి. తరువాత వాటిని తీసి ఉపయోగించవచ్చు. ఇలా వెల్లుల్లి రెబ్బలను మొలకెత్తించి తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# కార్మికుల హక్కులకై పోరాడుదాం

**- టియుసిఐ**







**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**
ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో టియుసిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు టియూసిఐ జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ప్రారంభోపన్యాసంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కొరకు ప్రతి ఒక్కరు పోరాడాలని కోరారు. మొదటి క్లాస్ టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్య గారు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న ఈ దోపిడీ ప్రభుత్వాలపై తిరుగుబాటు జెండా ఎగరవేయకుండా సమస్యలు పరిష్కారము కావని అన్నారు. సంగటిత అసంఘటిత కార్మికులను ఐక్యం చేస్తూ భారత రాజ్యాంగం ప్రకారం ఉన్నటువంటి చట్టాలను అమలుపరచకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నిర్వీర్యం చేస్తూ, రద్దు చేయటం సమంజసం కాదని వాటిని సాధించుకోవడం కోసం పోరాటం చేయాలని అన్నారు. కనీస వేతనాల చట్టాల ప్రకారం 26 వేల జీతం చెల్లించాలని,వ్యవసాయ పనులలో, భవన నిర్మాణ కార్మిక రంగంలో పనిచేస్తున్న కూలీలకు లింగ వివక్షత లేకుండా సమాన పనికి, సమాన వేతనం చెల్లించాలని అన్నారు. అదేవిధంగా కేజీబీవీ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భారము తగ్గించి,ఖాళీలను భర్తీ చేసి సరియైన వేతనము చెల్లించాలని అన్నారు. రెండవ క్లాస్ కార్మిక చట్టాల గురించి టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ కార్మికులకు 29 రకాల చట్టాలు ఉన్నాయని వాటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా చేసి కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారు అన్నారు. పూర్వకాలంలో భూస్వాముల కింద బానిస బతుకులో బతికిన విధంగా సెలవులు లేకుండా చేస్తూ వారి యొక్క శక్తి సామర్థ్యాలను కూడా నిర్వీర్యం చేసి అక్షేతనంగా శక్తిహీనులుగా చేస్తున్నారు. పారిశ్రామిక విభాగాల చట్టం, ఇన్సూరెన్స్ చట్టం, బోనస్ చట్టం, వేతనాల చెల్లింపుల చట్టం ఇంకా అనేక రకాల చట్టాలపై అవగాహన కల్పిస్తూ దోపిడి నుండి మనలో మనం రక్షించుకోవాలని కార్మిక రాజ్య స్థాపన జరగాలని కోరారు. అందుకు ప్రపంచ కార్మికులారా ఏకంకాండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, టియుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, కోశాధికారి ఐతరాజు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు దర్శనం రమేష్, చెడుపాక రవి,శేషగిరి,రజాక్, కిట్టయ్య, సంసోన్, సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు





**టుడే తెలంగాణ న్యూస్ కోదాడ**
గురువారం కోదాడ పట్టణం లోని బాలాజీ నగర్ లో కే ఆర్ ఆర్ జూనియర్ కళాశాల, జడ్పీ హెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ చేశారు.కే ఆర్ ఆర్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని ఇంటర్ లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఈ సంవత్సరం కుడా అలాగే కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని అన్నారు. జీవితంలో ముఖ్యమైన అంశాలకీ సంబంధించి జీవితంలో స్థిరపడిన పెద్దల సలహాలు తీసుకోని 5 సంవత్సరాల తర్వాత భవిష్యత్తులో ఎలా స్థిరపడితే బాగుంటుందో ఇంటర్లోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా కార్యాచరణ మొదలు పెట్టాలని అలాగే ప్రతి ఒక్కరికి వేరువేరు లైఫ్ స్టైల్స్ ఉంటాయని దానికి తగట్టుగా ఆప్షన్స్ ఎంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యంను బట్టి భవిష్యత్ ఉంటుంది కాబట్టి ఎంచుకున్న సబ్జెక్ట్ పై నాలేడ్జ్, స్కిల్స్, పర్సనాల్టీ పెంచుకోవటం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి సమయపాలన పాటించాలని తఅన్నారు. టాయిలెట్స్ కావాలని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా త్వరలో పనులు ప్రారంభించాలని డి ఈ రమేష్ ని ఆదేశించారు. తదుపరి జడ్పీ హెచ్ ఎస్ ని సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రలోని చిన్నారులతో ముచ్చటించారు. వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు మంచిగా పాటలు పాడటంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనం కొరకు తయారు చేసిన అన్నం, కూరలను పరిశీలించి మెను ప్రకారం నాణ్యత పాటిస్తూ రుచి కరంగా వంటలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ఎం ఈ ఓ సలీం షరీఫ్,ప్రధాన ఉపాధ్యా యులు ఇందిరా,వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు , ఆర్ ఐ రాజేష్ అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

# అత్యవసర సమయంలో సిపిఆర్ ఫలితాలనిస్తుంది






**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**
సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రభుత్వ వైద్యులచే సిపిఆర్ పై శిక్షణ ఇవ్వడం జరిగినది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి ఏఆర్ డిఎస్పి నరసింహ చారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రమాదాలు జరిగి ఎవరైనా క్షతగాత్రులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న లేదా ప్రాణాలు పోయే సందర్భం ఉన్నప్పుడు అత్యవసరమైన సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సిబ్బంది అందరికీ సిపిఆర్ పై విడతల వారిగా శిక్షణ ఇస్తామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. జిల్లా పోలీస్ సిబ్బంది అందరూ శిక్షణను సద్వినియోగం చేసుకొని మెలకువలు నేర్చుకోవాలని తద్వారా ప్రమాదాల సమయంలో గుండెపోటుల సమయంలో బాధితులను కాపాడాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ సిబ్బంది జిల్లా వైద్యాధికారి, జిల్లా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణలో మరోబిసి ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలి



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** తెలంగాణ రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైనదని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిసి జెఎసి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ బిసి బంద్ ఫర్ జస్టిస్ 18 వ తారీకు తలపెట్టిన కార్యక్రమాన్ని సూర్యాపేట పట్టణంలో వివిధ పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలు, వ్యాపారస్తులు కార్మిక లోకం ,సబ్బండ వర్గాల ప్రజలందరూ స్వచ్ఛందంగా అందరూ ఈ బందుకు సహకరించి మరొక్కసారి బీసీల ఐక్యత చాటాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆనాడు కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని ప్రగల్బాలు పలికి నేడు బీసీలకు మొండి చేయి చూపిన దాఖలాలు కనిపిస్తున్నయన్నారు. చట్టబద్ధతకు లోబడి చేయాల్సిన చట్టాలని వారికి నచ్చిన రీతిలో జి ఓ నెంబర్ 9 ని తీసుక వచ్చినది వారి యొక్క రాజకీయ స్వలాభం కోసమే తప్ప వెనకబడినటువంటి బీసీ వర్గాల ప్రజల కోసం కాదు అనేది తేట తెల్ల మైందని తెలిపారు. రాష్ట్రంలో ఉండబడిన బీసీ వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉందనీ తెలియజేశారు. ఇంతకాలం ఊసరవెల్లి రంగులు మార్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెబుతూ కాలం వెళ్ళదీసి,దింపుడు కాలం రోజు వరకు బీసీలను మభ్యపెడుతూ రోడ్డున పడేసిందనీ అన్నారు .బిసి లను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందనేసి చెప్పవచ్చు అని,రానున్న రోజులలో రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని అన్నారు. ఏదైతే రాష్ట్రం కోసం బరితెగించి బడిసెలు పట్టుకొని కొట్లాడినామో,సబ్బండ వర్గాల యొక్క ఐక్యతను కూడగొట్టి బీసీల రిజర్వేషన్లపై మళ్లీ పోరుబాట పట్టడానికి ఈ బీసీ బిడ్డలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల కోసం బంద్ కు ప్రకటించడం జరిగినదనీ, ఆ బంద్ కు బీసీ జేఏసీ సూర్యాపేట పక్షాన పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు బైరోజు మదనా చారి, ముత్యం ,నాగేంద్రబాబు సాయి, శివ, మనోజ్, దీక్షత్, దిలీప్ నాయక్ ,ఉమేష్, చంద్రమోహన్ ,సన్నీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

TO-DAY TELANGANA
టుడే తెలంగాణ

# మైనర్లతో వీడియోలపై హైదరాబాద్ సీపీ స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్, అక్టోబర్ 16:** సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, పలు యూట్యూబ్ నిర్వాహకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. వ్యూస్ కోసం మైనర్లతో వీడియోలు తీయడంపై సీపీ ఫైర్ అయ్యారు. వైరల్ హబ్ యూట్యూబ్ ఛానల్‌లో మైనర్స్ ఇంటర్వ్యూని ఉద్దేశిస్తూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు సజ్జనార్. వ్యూస్ మాయలో పడి విలువలు మర్చిపోతే ఎలా అంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నలు సంధించిన హైదరాబాద్ సీపీ. సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి చిన్నారుల భవిష్యత్తును నాశనం చెయ్యొద్దంటూ హెచ్చరిక జారీ చేశారు. అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నలు సంధించారు. తక్షణమే వీడియోలు డిలీట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అప్లోడ్ చేసిన వీడియోలు డిలీట్ చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి వీడియోలు చేస్తే ఫోక్సో, జువెనైల్ జస్టిస్ యాక్ట్ వంటి చట్టాలను ఉల్లంఘించడమేనని అన్నారు. చిన్నారులతో సమాజానికి స్ఫూర్తినిచ్చే వీడియోలు చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో చిన్న పిల్లల అసభ్య వీడియోలు ఉంటే ఫిర్యాదు చేయాలని ప్రజలకు వినతి చేశారు. హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ గానీ, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ల ఫిర్యాదు చేయాలన్నారు. 'తల్లిదండ్రులుగా మీ బాధ్యత పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడటం అనే విషయాన్ని మరచిపోవద్దు. మీ పిల్లలను అనుచిత కంటెంట్ నుంచి దూరంగా ఉంచండి. వారికి సానుకూల వాతావరణం, సరైన విలువలు అందించండి' అంటూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక: కొండా మురళి



**వరంగల్,అక్టోబరు16:** ప్రజాస్వామ్యబద్ధంగా వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. పట్నాయక్ రిపోర్టుతోనే డీసీసీ అధ్యక్షుడిని ఏఐసీసీ గుర్తిస్తుందని చెప్పుకొచ్చారు. కొండా దంపతులకు ఓరుగల్లు ప్రజలు అండగా ఉన్నారని ఉద్ఘాటించారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీలకులు నవజ్యోతి పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా మురళి మీడియాతో మాట్లాడారు.హైదరాబాద్‌లో తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతోండటంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి కొండా సురేఖ రాలేకపోయారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పట్నాయక్‌కి కొండా సురేఖ ఏ పరిస్థితుల్లో ఈ సమావేశానికి రాలేక పోతున్నారనే విషయాన్ని వివరించారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమంతో రాహుల్ గాంధీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. పోరాటాల గడ్డ ఓరుగల్లు అని కొండా మురళి అభివర్ణించారు.కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక: నవజ్యోతి పట్నాయ క్రృజాధారణ ఉన్న నాయకునికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కుంతుందని డీసీసీ అధ్యక్ష ఎన్నికల పరిశీల కులు నవజ్యోతి పట్నాయక్ స్పష్టం చేశారు. సంఘటన్ శ్రీజన్ అభియన్ ప్రత్యేక కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. డీసీసీ అధ్యక్ష ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందని తెలిపారు నవజ్యోతి పట్నాయక్.క్షేత్రస్థాయిలో విచారణ అనంతరం డీసీసీ అధ్యక్ష ఎన్నిక పూర్తి అవుతుందని వివరించారు. కార్యకర్తలే కాంగ్రెస్‌కి బలమని కొనియాడారు. కార్యకర్త అభిప్రాయం మేరకే డీసీసీ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని తెలిపారు. తాను రిపోర్టు రాసి ఏఐసీసీకి అందిస్తానని.. అది తన బాధ్యత అని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నేతలు ఎవరి కైనా డీసీసీ కావాలని ఉంటే పేరు నమోదు చేసుకోవాలని నవజ్యోతి పట్నాయక్ సూచించారు

# మంత్రుల కేబినెట్ కాదు మాఫియా డాన్ల కేబినెట్



**హైదరాబాద్, అక్టోబర్ 16:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది మంత్రుల క్యాబినెట్ కాదని.. మాఫియా డాన్ల క్యాబినెట్ అంటూ బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన అనుచరుడు రోహిన్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాల్ డేటా బయటకు తీస్తే దొంగల ముఠా బయటకు వస్తుందన్నారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వ్యవహారంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నిజాలు చెప్పిందని అన్నారు. సీఎం రేవంత్ అనుచరుడు రోహిన్ రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా మారారని విమర్శించారు. రోహిన్ రెడ్డి ఆఫీస్‌లోనే తుపాకీ పెట్టి బెదిరించటమే ఇందుకు నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరనున్నట్లు తెలిపారు. డెక్కెన్ సిమెంట్ ఫ్యాక్టరీ వాళ్ళను బెదిరించిన వెపన్ ఎవరిదో విచారించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని పాలిస్తుంది మీనాక్షి నటరాజనా? రేవంత్ రెడ్డినా? అని ప్రశ్నించారు. కమీషన్ పంపకాల్లో తేడా రావటం వల్లనే.. మంత్రుల మధ్య కొట్లాటలు జరుగుతున్నాయంటూ వ్యాఖ్యలు చేశారు. మంత్రి ఇంటికి వెళ్ళి నిందితుడిని పట్టుకురాలేని పరిస్థితి వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి అయిందంటూ కామెంట్స్ చేశారు. మంత్రుల స్థానంలో మాఫియా డాన్లు కూర్చున్నారంటూ విమర్శ లు గుప్పించారు. తనను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చంపే ప్రయత్నం చేస్తున్నారని ఆర్మీ జవాన్ చెప్పినా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు.స్థానిక ఏసీపీ తిరుపతి రెడ్డి ఫిర్యాదు తీసుకోవటం లేదని ఆర్మీ జవాన్ స్వయంగా చెప్తున్నా రన్నారు. అవినీతిలో వాటాల కోసం మంత్రులు బహిరంగంగా కొట్లాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు దుకాణాలు తెరుచుకుని ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. సామా న్యులకు ఒక న్యాయం.. మంత్రులకు మరొక న్యాయమా? అని నిలదీశారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎపిసోడ్‌పై ఎఫ్ఐఆర్ ఎందుకు చేయలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# నగరంలో రేవ్ పార్టీ భగ్నం చేసిన పోలీసులు



**రంగారెడ్డి:** మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీ కలకలం రేపింది. లింగంపల్లి గ్రామంలోని ఓ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఫాం హౌస్‌పై పోలీసులు దాడి చేసి రేవ్‌పార్టీని భగ్నం చేశారు. రేవ్‌పార్టీలో 25 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2 లక్షల 40 వేల నగదు, 15 మొబైల్ ఫోన్లు, 11 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రేవ్ పార్టీలో పాల్గొన్న వారిని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.అయితే.. స్వాధీనం చేసుకున్న వాహనాలలో ఎమ్మెల్సీ వాహనం ఉన్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ స్టీకర్ ఉన్న వాహనాన్ని పోలీసులు కనపడకుండా దాచేస్తున్నారని వార్తలు పుట్టుకొస్తున్నాయి. అయితే వాహనంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్టిక్కర్లు, వాహనం లోపల కండువాలు కూడా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ స్టిక్కర్ కనిపించకుండా వైట్ పేపర్‌ను పోలీసులు అతికించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలో పాల్గొన్న వారిని పోలీసులు తప్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో తరచూ రేవ్ పార్టీ ఉదంతాలు వెలుగులోకి వస్తోన్నాయి. తాజాగా మహేశ్వరం పరిధి గట్టుపల్లి శివారులోని కోర్పోలు చంద్రారెడ్డి రిసార్టులో మంగళవారం రాత్రి జరుగుతున్న రేవ్ పార్టీని ఎస్వోటీ బృందం, మహేశ్వరం పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. దీనిలో 72 మందిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. గాజుల రామారానికి చెందిన తిరుపతిరెడ్డి, రాక్ స్టార్ ఫెర్టిలైజర్స్ సైదారెడ్డి వివిధ ప్రాంతాలకు చెందిన డీలర్స్‌తో రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో రాష్ట్ర రాజకీయాల్లో మార్పు ఖాయం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 16:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రంలో ఒక చర్చనీయాంశంగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగడ్డ డివిజన్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ఈ ఎన్నికను ఎవరూ కోరుకున్నది కాదని. స్థానిక శాసనసభ్యులు స్వర్గస్థులు కావడం వల్ల ఈ ఎన్నికలు వచ్చాయన్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర రాజకీయాలలో మార్పు తెచ్చే ఎన్నిక అని చెప్పుకొచ్చారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, పదేళ్లకుపైగా కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్.. జూబ్లీహిల్స్‌ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా డ్రైనేజీ పొంగిపొర్లుతోందని.. ఎక్కడ చూసినా చెత్తాచెదారంగా మారి ఒదన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలించేది కాంగ్రెస్ కాదని.. మజ్లిస్ పార్టీ అంటూ దుయ్యబట్టారు.ఆ మూడు కుటుంబ పార్టీలే.పాతబస్తీలో మజ్లీస్ గుండాల కారణంగా చాలా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపో యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రాష్ట్రాన్ని పాలించాయన్నారు. నాడు కేసీఆర్ పాలనలో మజ్లీస్ పార్టీ భుజాల మీద మోశారని. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేస్తోందని తెలిపారు. ఈ మూడు పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. వీరందరూ కలిసి బీజేపీ పార్టీని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ పార్టీ నేతలు మంత్రి పదవులు అనుభవించారని గుర్తు చేశారు. ఈ మూడు పార్టీలు కుటుంబ పార్టీలే అని.. వారి కోసమే పని చేస్తాయని విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని పరోక్షంగా మజ్లీస్ పార్టీ ఏలాలని చూస్తో ఒదన్నారు. జూబ్లీహిల్స్‌ను మజ్లీస్ పార్టీకి అప్పజెప్పొద్దన్నారు సెంట్రల్ మినిస్టర్. హామీలు ఏమయ్యాయి?..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2,500, మోటార్ సైకిళ్లు, తులం బంగారం ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు విపరీతమైన దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఇస్తామన్న రూ.4,000 ఏమయ్యా యని అడిగారు కేంద్రమంత్రి. వీటిపై యువకులు, మహిళలు కాంగ్రెస్‌ను నిలదీయాలన్నారు. ఇప్పటికి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. బీసీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఇస్తామన్న లక్ష కోట్లు ఏమయ్యాయని.. ఎందుకు ఇవ్వలేదో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామన్నారని, ఇచ్చారా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఏ హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కనీసం స్ట్రీట్ లైట్లు కూడా వేయలేదని కేంద్రమంత్రి మండిపడ్డారు. వారికి ఓటేస్తే మజ్లిస్‌కు వేసినట్టే..ముఖ్యమంత్రి తిరిగే రూట్లలో కూడా స్ట్రీట్ లైట్లు లేవన్నారు. తెలంగాణలో బీజేపీ ఎదగకుండా అధికార పార్టీతో కలిసి మజ్లీస్ పార్టీ ప్రయత్నిస్తుందని కిషన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రె స్ పార్టీకి ఓటు వేస్తే అది మజ్లీస్ పార్టీకి వేసినట్టే అని అన్నారు. బీఆర్ఎస్‌కు తెలంగాణలో భవిష్యత్ లేదని.. ఆ పార్టీకి ఓటు వేస్తే మూసీలో వేసినట్టే అంటూ కామెంట్స్ చేశారు. బీజేపీ కార్యకర్తలు నవంబర్ 11 వరకు నిబద్ధతతో పని చేయాలని.. ప్రజల మధ్యలో పని చేయాలని సూచించారు. బీజేపీ అభ్యర్థి దీపక్ ప్రజల మధ్యలో ఉన్న నాయకుడన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా పని చేశారన్నారు. బీజేపీ అభ్యర్థి అయిన దీపక్ కోసం పని చేయాలని.. కార్యకర్తలం అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మజ్లీస్ పార్టీ కబంధ హస్తాల నుంచి హైదరాబాద్‌ను రక్షించుకోవా లన్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్‌లో న్యాయం గెలవాలని.. ప్రజలే గెలవాలని తెలిపారు. పేద ప్రజలకు బీజేపీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వెల్లడించారు. అందరికీ ఉచిత బియ్యాన్ని అందిస్తోందన్నారు. దేశానికి ప్రధాన మంత్రి మోదీ ప్రపంచ వ్యాప్తంగా పేరు తీసుకొచ్చారని.. పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# 18న బీసీ బంద్‌లో పాల్గొంటాం బీఆర్ఎస్ బీసీ నేతలు



**హైదరాబాద్ :** బీసీ రిజర్వేషన్ల సాధనకు మద్దతుగా ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టబోయే బీసీ బంద్‌లో పాల్గొంటామని బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో వీరు మీడియాతో మాట్లాడారు.తెలంగాణ భవన్ నుంచే వెళ్లి బీసీ బంద్‌లో పాల్గొంటాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామా చేయడానికి చూసింది. కానీ ఆ డ్రామా వర్కవుట్ కాలేదు. మేము అసెంబ్లీ లోనే చెప్పినం.. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని. కుల గణన సరిగా జరగలేదు. కులగణన సర్వే పత్రంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం తప్పు అని వారు పేర్కొన్నారు.గవర్నర్ వద్దకు తీర్మానం వెళ్ళక ముందే ఢిల్లీలో ధర్నా చేశారు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ధర్నాకు రాలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి ఎంజాయ్ చేసి వచ్చారు. పార్టీల పరంగా ఎన్నికలకు వెళ్తామంటే తాము ఒప్పుకోమన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకనే ఎన్నికలకు వెళ్లాలి. చట్ట పరంగా షెడ్యూల్ 9 ప్రకారం ఎన్నికలకు పోవాలి. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటాం. 17 నెలల నుంచి కాంగ్రెస్ నిద్ర పోయింది. చట్టమే లేనిది జడ్జిలు తీర్పు ఎలా ఇస్తారు. అందరూ ఈ నెల 18వ తేదీన న బంద్‌కు సహకరించాలి. ప్రతి బీసీ బిడ్డ బంద్‌లో పాల్గొనాలని తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# మంత్రి కూతురి ఆరోపణలపై విచారణ చేయాల్సిందే



**హైదరాబాద్, అక్టోబర్ 16:** డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వివాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీ యజమానిని బెదిరించడంలో పెద్దవారి హస్తముందని కొండా కుటుంబ సభ్యులు అంటున్నారని.. దీని వెనుక ఎవరెవరు ఉన్నారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 'పోలీసులు ఓ మంత్రి ఇంట్లోకి వెళ్ళారు. మంత్రి కూతురు.. సీఎం రేవంత్ రెడ్డితో పాటు అనేక మందిపై ఎలిగేషన్ చేశారు. సిమెంట్ కంపెనీల యజమానులను బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. కాంగ్రెస్, కరెప్షన్ సమానంగా ప్రయాణం చేస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దీనిపై వివరణ ఇవ్వాలి. ఇది దోచుకునే ప్రభుత్వంగా మారిపోతోంది. టికెట్‌లు కూడా దోచుకునే వారికే ఇస్తున్నారు' అని మండిపడ్డారు.మంత్రి కూతురు చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దోచుకున్న సొత్తు పంచుకుంటున్నారని.. ఇప్పుడు దోచుకున్న సొత్తు పెంచుకునేందుకు తప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం దోచుకునే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణను దోచుకున్న పార్టీలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ.. అవినీతి, తప్పుడు పాలన, దోపిడీ అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలపాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని బీజేపీరాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.రామచంద్ర రావు ఇంకా మాట్లాడుతూ.. స్థానికంగా తయారైన వస్తువులు కొనుగోలు చేసే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. చేతి వృత్తులు భారత దేశంలో అనేక వస్తువులు ఉన్నాయని.. భూవనగిరి, గద్వాల, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో చేతి వృత్తులకు ప్రత్యేకత ఉందని తెలిపారు. ఇలాంటి వృత్తి చేసేవారు ఈ మధ్య ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని బీజేపీ ఆలోచన చేస్తోందన్నారు. భారత వస్తువులకు బయట కూడా డిమాండ్ రావాలని.. ఈ ప్రభావం ఆర్థిక వ్యవస్థపై కూడా ఉంటుందన్నారు. బీజేపీ వచ్చిన తర్వాత లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజంను నిర్మూలిస్తామని చెప్పామని.. నిన్న అనేక మంది మావోలు ప్రభుత్వం ముందు లొంగిపోయారన్నారు. చాలామంది అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ లొంగి పోయారనితెలిపారు. లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజం ఫ్రీ భారతదేశంగా మారుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై మడమ తిప్పేది లేదు'



**రామవరం, అక్టోబర్ 16 :** సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, సింగరేణి మనుగడ కాపాడాలంటే కొత్త బొగ్గు బ్లాకులు రావాలని ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో పర్యటించి గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఏరియా జీఎం షాలెం రాజుతో సమావేశమైయ్యారు. ఏరియాలోని వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో విస్తృతంగా పర్యటించి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక సమస్యల పట్ల మడమ తిప్పకుండా పోరాడుతామన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సొంతింటి పథకం అమలు చేయాలని, కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ రద్దు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న డిమాండ్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించుకున్నారని నేడు ప్రైవేటీకరణ వల్ల ఆ హక్కులు ఒక్కక్కోటిగా కోల్పోయే పరిస్థితి వస్తుందని, సింగరేణిలో ప్రైవేటీకరణ అయితే పర్మినెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఏఐటీయూసీ నాయకులు శేషగిరి రావు, విఠల్ రావు, రాజ్ బహద్దూర్ గౌర్, యూనియన్ కొమురయ్య దశాబ్దాల కిందటే చేసిన పోరాటాల ఫలితంగా దీపావళి బోనస్, లాభాల వాటా, పెన్షన్ స్కీమ్ లు సాధించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ నిలుపుదల సరైంది కాదన్నారు .

# మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మమ్మల్ని వదిలేయండి అని రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకొని మొక్కాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మా అమ్మను ఇష్టమొచ్చినట్లు తిట్టేవాడు. ఢిల్లీలో ఖర్గేతో మీటింగ్‌లో మా అమ్మను రేవంత్ రెడ్డి తిడితే ఆరోజు మా అమ్మ ఎంతో ఏడ్చింది అని సుష్మిత తెలిపారు. రేవంత్ రెడ్డి తమ్ముళ్లు తెలంగాణలో మొత్తం భూములు కబ్జా చేస్తున్నారు. మంచిరేవులలో విల్లాలు కట్టుకున్న కొందరు వ్యక్తులు దారి కోసం ఎండోమెంట్ భూమిని అడిగారు.. అది ఇస్తే పక్కన ప్రైవేట్ ల్యాండ్ ఇస్తామని అన్నారు. ఈ ఫైల్ మీద కొండా సురేఖ సంతకం చేస్తే, జపాన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి ఆ ఫైల్‌ను ఆపించాడు. ఎందుకంటే రేవంత్ రెడ్డి తమ్ముళ్లు ఆ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారు.. అందుకే మా అమ్మ సంతకం పెట్టిన ఫైల్‌ను రేవంత్ రెడ్డి ఆపేశాడని సుస్మిత పేర్కొన్నారు.ఆ ఇద్దరు మంత్రులు, సీఎం తప్పునిన్నటి నుంచి మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద హైడ్రామా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయినా కూడా ఇప్పటి వరకు కొండా సురేఖతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడలేదని తెలుస్తోంది. ఇక పలువురు మంత్రులు సురేఖకు సంఘీభావం తెలిపినట్లు సమాచారం. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మినహా మిగిలిన మంత్రుల సంఘీభావం తెలిపారని వార్తలు వినిపిస్తున్నాయి. క్యాబినెట్లో నిన్నటి హైడ్రామాపై చర్చిద్దామని కొండా సురేఖకు కొందరు మంత్రులు హామీ ఇచ్చారని సమాచారం.తాజాగా డిప్యూటీ సీఎంతో కొండా సురేఖ, సుష్మిత భేటీఈ పరిణామాల నేపథ్యంలో ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి కొండా సురేఖ, ఆమె కూతురు సుష్మిత భేటీ అయ్యారు. నిన్న రాత్రి జరిగిన పరిణామాలన్నింటిని భట్టికి సురేఖ వివరించారు. కాసేపట్లో మీనాక్షి నటరాజన్‌ను కొండా సురేఖ కలవనున్నట్లు తెలుస్తోంది.

TO-DAY TELANGANA

# ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ



**అమరావతి:** కర్నూలు విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్‌ను చూపించి పరిచయం చేస్తూ.. సీఎం చంద్రబాబు నవ్వారు. మంత్రి లోకేశ్‌ను చూసిన మోదీ ఆశ్చర్యంగా ఉందన్నారు. లోకేశ్ చాలా బరువు తగ్గి పోయావు అంటూ.. మోదీ చమత్కారంగా మాట్లాడారు. త్వరలో మీ నాన్నలా తయారవుతావ్ అన్న మాట అని, లోకేశ్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానిస్తూ.. నవ్వారు. ప్రధాని కామెంట్స్‌కు చంద్రబాబు, లోకేశ్ చిరునవ్వులు చిందించారు. అనంతరం లోకేశ్‌ను గుడ్ అంటూ.. భుజం తడుతూ ప్రధాని మోదీ ముందుకు సాగారు. కర్నూల్‌లోని ఓర్వకల్లు విమానాశ్రయానికి ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు స్వాగతం పలికారు. ఆ సమయంలో ఈ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఏపీ పర్యటనలో ఉన్న ప్రధాని ప్రస్తుతం.. శ్రీశైలం చేరుకున్నారు. అక్కడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని మోదీ దర్శించుకోనున్నారు. సుమారు 50 నిమిషాల పాటు భ్రమరాంబ మల్లికార్జున స్వామి సేవలో గడపనున్నారు. తర్వాత శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. సుమారు 40 నిమిషాల పాటు శివాజీ స్ఫూర్తి కేంద్రం ద్యాన మందిరంలో మోదీ గడుపుతారు. అనంతరం 1.30 గంటలకు శ్రీశైలం నుంచి బయలుదేరి కర్నూలు బహిరంగ సభకి బయలుదేరి వెళ్తారు.

# ప్రధాని మోదీ పర్యటన వైసీపీ ఫేక్ ప్రచారం

**కర్నూలు, అక్టోబరు16:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ (గురువారం) కర్నూలు జిల్లా లో పర్యటించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ పర్యటనను సైతం వైసీపీ నేతలు ఫేక్ ప్రచారానికి వాడుకుంటున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారంపై కేంద్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఆరా తీసింది. ప్రధానికి ఆహ్వానం పలికిన సందర్భాన్ని సైతం ఫేక్ ప్రచారానికి వాడుకుంటున్నారు వైసీపీ నేతలు. ఎలాంటి వినతి పత్రం ఇవ్వకుండానే మెడికల్ కాలేజీలు, వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చాలని వినతి పత్రం ఇచ్చినట్లు, ప్రధానిని కోరినట్లు అసత్య ప్రచారానికి దిగారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏనాడూ ప్రధాని మోదీ పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ప్రతిపక్ష పార్టీని ఆహ్వానించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం వైసీపీ ప్రజా ప్రతినిధులకు సైతం ఆహ్వానం పలికింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లోనూ పార్టీలకి అతీతంగా ప్రోటోకాల్ పాటించి ప్రజాప్రతినిధులని గౌరవించింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన గౌరవాన్ని కూడా నిలబెట్టుకోలేదు వైసీపీ ప్రజా ప్రతినిధులు. ప్రధాని కార్యక్రమాన్ని సైతం తమ ఫేక్ ప్రచారానికి వాడుకున్నారు వైసీపీ ప్రజా ప్రతినిధులు.








# భవానీ దీక్ష విరమణల షెడ్యూల్ ప్రకటించిన ఇంద్రకీలాద్రి దేవస్థానం

**విజయవాడ, అక్టోబరు16):** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లే శ్వరస్వామి వార్ల దేవస్థానం2026 నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ (గురువారం) ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మీ పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదురోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరుగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.



# అమరావతిలో నిరుద్యోగులకు ఉపాధి

**అమరావతి:** నగరాన్ని 'గ్రీన్ రాజధాని'గా అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే. పూర్తి స్థాయి పునరుత్పాదక శక్తితో నడిచే ప్రపంచంలోని మొట్టమొదటి రాజధాని ఇదేనని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ గ్రీన్ విజన్‌లో భాగంగా పునరుత్పాదక ఇంధనాల వాడకంతో పాటు.. రోడ్లు, ఉద్యానవనాలు, బఫర్ జోన్‌ల వెంట విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టనున్నట్లు మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచారు. గ్రీన్ స్పేస్‌లు, స్థిరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక లు రూపొందించారు. ప్రస్తుతం ఆ ప్లాన్ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. అమరావతికి హరిత హారం వేయడం కోసం.. మొక్కలు పెంచేందుకు వీలుగా ఉద్ధండరాయునిపాలెంలో సీఆర్డీఏ సెంట్రల్ నర్సరీ నిర్మిస్తున్నారు. నర్సరీతో పాటు రైతు శిక్షణ కేంద్రం కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ శిక్షణ కేంద్రంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నగరంలో పచ్చదనం పెంచడం కోసం. ఉద్ధండరా యునిపాలెంలో రూ.75 లక్షలతో సీఆర్డీఏ ఉద్యాన నర్సరీని ఏర్పాటు చేస్తోంది. నర్సరీతో పాటు రైతు శిక్షణ కేంద్రం కోసం 25 ఎకరాలు కేటాయించారు. కరకట్ట దిగువన ఈ ప్రదేశం ఉంది. ఇందులో 5 ఎకరాల స్థలాన్ని.. రాజధాని ప్రాంత నిరుద్యోగులు, రైతు కూలీలకు శిక్షణ ఇచ్చేందుకు కేటాయించారు. మిగతా 20 ఎకరాల్లో రాజధాని ప్రాంత వాతావరణం, నేలలకు తగిన మొక్కలను పెంచనున్నారు. నగరంలో పచ్చదనం పెంపునకు ఈ నర్సరీ మొక్కలను ఉపయోగించనున్నారు. రహదారుల పక్కన, డివైడర్ల మధ్యలో, ఉద్యానాలు, ఎల్పీఎస్ లేఔట్లలో ఈ నర్సరీ మొక్కలనే వాడనున్నారు.





# విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు

**అమరావతి, అక్టోబర్ 16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన ఖారారు అయింది. నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు సీఎం చంద్రబాబు నాయుడు బ్రిటన్ రాజధాని లండన్‌లో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటన చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా లండన్‌లోని పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను వారికి ఆయన సోదాహరణగా వివరించనున్నారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నం వేదికగా భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు హాజరు కావాలని ఆ పారిశ్రామిక వేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు. సీఎం చంద్రబాబు, సీనియర్ ఐఏఎస్ అధికారి కార్తికేయ మిశ్రాతోపాటు పలువురు అధికారుల బృందం లండన్ బయలుదేరి వెళ్లనుంది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 22 నుంచి. మరోవైపు అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు సీఎం చంద్రబాబు నాయుడు దుబాయ్, అబుదాబి, యూఏఈలలో పర్యటించనున్నారు. విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు విదేశీ పెట్టుబడుదారులను ఆహ్వానించేందుకు ఆయా దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రియల్ ఎస్టేట్స్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్‌తోపాటు రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్స్ రంగాల్లో పెట్టుబడుదారులను ఆయన ఆహ్వానం పలకనున్నారు. ఈ విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డిలతోపాటు వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. ఇప్పటికే పలు విదేశీ పర్యటనలు.





ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజధాని అమరావతి తోపాటు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం సర్కార్ కీలకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా సీఎం చంద్రబాబు విదేశాల్లో పర్యటిస్తూ.. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే సింగపూర్, దావోస్‌లో సైతం ఆయన నగరంలో. విశాఖపట్నం వేదికగా నవంబర్‌లో రెండు రోజుల పాటు భాగస్వామ్య సదస్సు జరగనుంది. భారీ ఎత్తున నిర్వహించే ఈ సదస్సుకు వివిధ దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. మరోవైపు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణపాటు పలువురు ఉన్నతాధికారులు సైతం దక్షిణ కొరియాలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రభుత్వాధికారులతోపాటు పారిశ్రామికవేత్తలతో ఈ బృందం వరుస భేటీలు నిర్వహించింది. ఆ దేశ ప్రతినిధి బృందాన్ని సైతం ఈ సదస్సుకు మంత్రి నారాయణ ఆహ్వానించిన విషయం విదితమే.


# ఏపీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైలం ఆలయాన్ని సందర్శించారు

ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నారు. ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు పీఎంకు వివరించారు. ఈ ముగ్గురు నేతలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఏపీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైలం ఆలయాన్ని సందర్శించారు. ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉండగా.. ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఎం మోదీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా పీఎం మోదీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం, భ్రమరాంబ దేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ప్రధాని మోదీ ఈ క్షేత్రాన్ని దర్శించుకున్న ఐదవ ప్రధానిగా నిలిచారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం, భ్రమరాంబ దేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ప్రధాని మోదీ ఈ క్షేత్రాన్ని దర్శించుకున్న ఐదవ ప్రధానిగా నిలిచారు. ప్రధాని మోదీ ఆలయం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు ప్రధానికి వివరించారు. ఈ ముగ్గురు నేతల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రధాని మోదీ ఆలయం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ విశేషాలను సీఎం చంద్రబాబు ప్రధానికి వివరించారు. ఈ ముగ్గురు నేతల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆలయంలో పూజల అనంతరం ప్రధాని మోదీ శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 1677లో శ్రీశైలాన్ని సందర్శించిన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ స్మారక సముదాయాన్ని ఆయన పరిశీలించారు. ఈ ధ్యాన మందిరంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ధ్యానముద్రలో ఉన్న విగ్రహంతో పాటు నాలుగు దిక్కులలో ప్రతాప్‌గఢ్, రాజ్‌గఢ్, రాయ్‌గఢ్, శివనేరి వంటి ముఖ్యమైన కోటల నమూనాలు ఉన్నాయి. ప్రధాని మోదీ అక్కడ ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి నమస్కరించి, దర్బార్ గోడలపై ఉన్న ఆయన జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా వీక్షించారు.



# మన నమో అంటే విక్టరీ ఏది చేపట్టినా విజయమే

**కర్నూలు, అక్టోబర్ 16:** భారత్‌ను తిరుగులేని శక్తిగా ప్రధాని మోదీ మారుస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ.. బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన నేల అని.. కర్నూలు ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని చెప్పుకొచ్చారు. మన నమో అంటే విక్టరీ.. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే అని అన్నారు. గుజరాత్ సీఎంగా. దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేస్తుకున్నారని తెలిపారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీది అంటూ మంత్రి కొనియాడారు. మోదీ కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగిందన్నారు. ట్రాంప్ టారిఫ్స్‌తో పలు దేశాలు వణికినా మోదీ బెదరలేదని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు సూపర్ సేవింగ్ అయ్యిందన్నారు. పేద ప్రజల చిరునవ్వే మోదీకి పండుగన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీదే అని వెల్లడించారు. జీఎస్టీ తగ్గింపుతో రూ.8వేల కోట్ల ఆదాయం కోల్పోతామని చెప్పినా.. పేదలకు మంచి జరుగుతుందని సీఎం అన్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ కేంద్రంలో, రాష్ట్రంలో ఉందన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, హైవే ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని చెప్పారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే అని అంటూ ప్రధానిపై మంత్రి లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు. కాగా..జిల్లాలో ప్రధాన ప్రధాన మంత్రి నరేంద్ర పర్యటన కొనసాగుతోంది. శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శనం అనంతరం నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో పాల్గొన్నారు ప్రధాని. ఈ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి శివుడి జ్ఞాపికను బహుకరించారు సీఎం. ఆపై మోదీని సీఎం, డిప్యూటీ సీఎం శాలువతో సత్కరించారు. అలాగే ప్రధానికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ఆంజనేయస్వామి జ్ఞాపిక అందజేశారు. మరి కాసేపట్లో రూ.13,430 కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రూ.9,449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే రూ.2,279 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు.



# మిథున్ రెడ్డి యూఎస్ టూర్ అనుమతిపై తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు

**అమరావతి, అక్టోబర్ 16:** మద్యం కేసులో నిందితుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతించాలని దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే అక్టోబర్ 26వ తేదీన అమెరికా వెళ్ళే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డి పేరు ఉన్న విషయం విదితమే. అయితే అక్టోబర్ 20వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు తనను అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కేసులో అరెస్టయిన సందర్భంగా ఆయన పాస్ పోర్టును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తనకు పాస్ పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిథున్ రెడ్డికి పాస్‌పోర్ట్ అందజేయాలంటూ సిట్ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే తనపై ఉన్న లుక్ ఔట్ సర్క్యులర్ రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మిథున్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఐక్యరాజ్య సమితికి వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చోటు దక్కింది. బీజేపీ ఎంపీ పురందేశ్వరి నాయకత్వంలో ఈ ప్రతినిధి బృందం అక్టోబర్ 27 నుంచి జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్‌కు హాజరుకానుంది. ఈ నేపథ్యంలో తనకు పాస్ట్ పోర్టు అందజేయాలంటూ ఎంపీ మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ సమావేశాలు సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కానీ ఈ పార్లమెంటరీ బృందం అక్టోబర్27 నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటుంది. అందుకోసం ముందుగానే ఈ బృందం అమెరికా వెళ్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దీంతో వైఎస్ జగన్.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే అప్పటి వరకు ఉన్న మద్యం బ్రాండ్లను పక్కన పెట్టి కొత్త మద్యం బ్రాండ్లను మార్కెట్లో విడుదల చేశారు. ఇక ఈ మద్యం లావాదేవీలు ఎక్కడ ఆన్ లైన్‌లో జరగ లేదు. అదీకాక ఈ మద్యం బ్రాండ్లు తాగి వందలాది మంది మరణిం చారు. వేలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఇక 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఈ మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రూ. 3, 500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు సిట్ నిర్ధారించింది. ఈ మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉన్న పలువురు ప్రముఖులను సైతం సిట్ అరెస్ట్ చేసింది. ఆ జాబితాలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి సైతం ఉన్నారు.



# హైటెక్ సిటీతో హైదరాబాద్ గూగుల్‌తో విశాఖ అభివృద్ధి

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- గూగుల్ సంస్థ విశాఖకు రాకపై హర్షం**

**అనంతపురం:** హైటెక్ సిటీతో నాడు హైదరాబాద్. గూగుల్‌తో నేడు విశాఖ అభివృద్ధి చెందుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతపేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతకు ఇదొక నిదర్శనమన్నారు. గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చి హైటెక్ సిటీగా రూపకల్పన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం వైజాగ్‌కు గూగుల్ సంస్థను తీసుకొచ్చి మరోసారి తన ముందుచూపు, దార్శనికతను చాటుకున్నారన్నారు. ప్రతిష్ఠాత్మక సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రానున్న ఐదేళ్లలో 1.33 లక్షల కోట్ల పెట్టుబడు లను పెట్టనుందన్నారు. తద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతిపెద్ద ఏఐ హబ్‌గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు. 2 లక్షల మందికి ఉపాధి కల్పించే 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబానికి కృత్రిమ మేధ ఫలాలను చేరువ చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుందన్నారు. భావితరాల కోసం వీరు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆశాభావం వ్యక్తం చేశారు.



TO-DAY TELANGANA
టుడే తెలంగాణ

# తాయిలాలకు లొంగితే అంతే సంగతులు !

ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళ్లుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతుకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ్ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పుకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యా లంయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది. ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహర్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకం గా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా



దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది.

## రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

- **మోడీ నాతో చెప్పి..హామీ కూడా ఇచ్చారు**
- **మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

**వాషింగ్టన్,అక్టోబర్16:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పొకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా





కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు.ఇదిలాఉండగా భారత్–పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్–పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

## ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

- **పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం**
- **ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్16:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్టు షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.



## పాక్‌తో చెలిమి కోసం ట్రంప్ ఆరాటం

- **భారత్‌లో సంబంధాలు దెబ్బతీసుకుంటున్నారు**
- **అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ వ్యాఖ్యలు**

**వాషింగ్టన్,అక్టోబర్16:** పాక్‌తో చెలిమి కోసమే ట్రంప్ ఆరాటం అని, అందుకు భారత్‌తో చెలిమిని వదులుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశ మాజీ రాయబారి ఒకరు సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ సొమ్ము కోసం ట్రంప్ అహంభావంతో వ్యవహరిస్తున్నారన్నారు. అందుకోసం భారత్–అమెరికా సంబంధాలను కూడా చెడగొట్టారని ఆరోపించారు. జపాన్‌కు అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనాను ఎదుర్కోవడంలో అగ్రరాజ్యానికి భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. 40ఏళ్ల వ్యూహాత్మక ప్రణాళికను, దౌత్య సంబంధాలను ఆయన వదులు కుంటున్నారు. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ చేసింది తానేనంటూ ట్రంప్ చేసిన వాదనను భారత ప్రధాని మోదీ అంగీకరించడం లేదు. ఇక, పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి భారీ మొత్తంలో డబ్బు అందుతోంది. ఈ కారణాల వల్లే భారత్–అమెరికా సంబంధాలను ట్రంప్ చెడగొడుతున్నారు. ట్రంప్ చేసిన ఈ భారీ తప్పిదాన్ని చైనా తమకు అనుకూలంగా మార్చుకుంటోందని ఇమాన్యుయేల్ ఆరోపించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్‌తో, అమెరికా వ్యాపారవేత్త జాక్ విట్కాఫ్ మధ్య బిజినెస్ డీల్ జరిగింది. విట్కాఫ్ కంపెనీలో ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్, అల్లుడు జేర్డ్ కుష్నర్ వాటాదారులుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీన్ని ఉద్దేశిస్తూనే ఇమాన్యుయేల్.. ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు.



## సనాతనమా సామాజిక న్యాయమా..




భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై నిండు న్యాయస్థానంలో ఆయన విధి నిర్వహణలో ఉండగా జరిగిన బూటు దాడి అత్యంత ఆందోళనకరమైనది. దీని మీద దేశంలో ఆశించిన స్థాయిలో నిరసన వ్యక్తం కాలేదు. ముఖ్యంగా రాజ్యాంగ రక్షణ బాధ్యత గల ప్రభుత్వం నుంచి, పాలక పక్షం నుంచి తగిన స్థాయిలో ఖండన వెల్లడి కాలేదు. ఈ దాడి చేసిన లాయర్ రాకేశ్ కిశోర్ సనాతన ధర్మాన్ని ప్రస్తావించారు. దానిని కాపాడడమే తన దాడి ఉద్దేశమని స్పష్టం చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్నవారు అదే ధర్మానికి అండగా నిలబడినవారు కావడం ఇక్కడ గమనించవలసిన విషయం. తాను కూడా దళితుడనేనని 71 సంవత్సరాల రాకేశ్ కిశోర్ ప్రకటించారు. దళిత కోణానికి ఎక్కువ ప్రాధాన్యం లభించకుండా చూడడానికి ఈ దాడి చేయించినవారు అందుకు దళితుడినే ఉపయోగించారని భావించవచ్చు.ఈ వివాదం నేపథ్యంలోకి వెళ్తే– ఖజురహోలో ముఖం తొలగించిన దేవతామూర్తి విగ్రహం తాను ఇష్టంగా ఆరాధించే విష్ణువు విగ్రహమనీ, దానిని పూర్వస్థితికి తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలనీ కోరుతూ రాకేశ్ దలాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో దావా వేశారు. ఈ విగ్రహం మధ్యప్రదేశ్‌లోని ఖజురహో సముదాయంలోని జవారి ఆలయంలో ఉన్నది. ఖజురహో ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ – యునెస్కో పరిధిలోనిది. మొగలాయిల కాలంలో దెబ్బతిన్నదని చెబుతున్న ఈ విగ్రహం శతాబ్దాలుగా భారత పురా సర్వే సంస్థ (Archeological Survey of India- ఏఎస్‌ఐ) నిరాదరణకు గురి అవుతున్నదని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. తమ ఇష్టదైవం పరిపూర్ణ విగ్రహాన్ని ఆరాధించడానికి భక్తులకు గల ప్రాథమిక హక్కును ఇది ఉల్లంఘిస్తున్నదని అన్నారు. దేశ పౌరులకు ఆరాధనా స్వేచ్ఛను హామీ ఇస్తున్న రాజ్యాంగం 25వ అధికరణ కింద జనహిత వ్యాజ్యాన్ని పిటిషనర్ దాఖలు చేశారు.దీనికి సమాధానంగా 'ముఖం కోల్పోయిన పురాతన విగ్రహాన్ని అలాగే ఉంచవలసిన బాధ్యత తమపై ఉన్నదనీ, దాని స్థానంలో కొత్త దానిని చేర్చడం పురా సంపద పరిరక్షణ నియమాలనూ, ఆ మేరకు గల అంత ర్జాతీయ వారసత్వ నిబంధనలనూ ఉల్లంఘించడమే అవుతుంద'నీ ఏఎస్‌ఐ స్పష్టం చేసింది. జస్టిస్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం ఇదే విషయాన్ని విశదీకరించి పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని ప్రజాప్రయోజన వ్యాజ్యం అనడానికి బదులు ప్రచార ప్రయోజన వ్యాజ్యం అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. 'మీరు గాఢమైన విష్ణుభక్తుడినని చెప్పుకుంటున్నారు కాబట్టి విగ్రహ పునరుద్ధరణకు ఆయన్నే ప్రార్థించండి' అని విచారణ సమయంలో పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారని తెలిసింది.

# చేతులెత్తేస్తే మన పని అయిపోయినట్లే!

## నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే ఓడిపోతావు: విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..



భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన %శ% అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ "నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి. వెస్టిండీస్‌తో సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్ పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు. గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్‌ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్‌లో కఠినమైన పిచ్‌లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును అన్ని గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున తన మొదటి ఐపీఎల్ టైటిల్‌ను కూడా గెలుచుకోవడం విశేషం.



# పెర్త్‌లో ఎవరికి బెర్త్

**• ఎవరు బెంచ్‌కే పరిమితం • గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్**

**• యశస్వి జైస్వాల్‌కు నిరాశేనా • 19న ఆస్ట్రేలియాతో తొలి వన్డే**

భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. ఈ సిరీస్‌కు రోహిత్ శర్మ కెప్టెన్‌గా లేరు. టెస్ట్ తర్వాత వన్డేలకు కూడా శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు. గిల్ సారథ్యంలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. పెర్త్‌లో ఎవరికి అవకాశం దక్కుతుంది, ఎవరు బెంచ్‌కే పరిమితం కానున్నారు. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీని కారణంగా యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. కోహ్లీ వన్డే రికార్డు విషయానికి వస్తే, 302 మ్యాచ్‌లలో 14,181 పరుగులు చేశాడు. మరో 54 పరుగులు చేస్తే, వన్డే ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కుమార్ సంగక్కరను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంటాడు. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే అవకాశం ఉంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. అయ్యర్ 70 వన్డేలలో 2,845 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడే అవకాశం ఉంది, ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఆరో స్థానంలో ఆడవచ్చు. అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు, అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్‌ను కూడా సమర్ధవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ పార్ట్-టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు.స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు. పేస్ బౌలర్లుగా మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడవచ్చు. పర్త్ పిచ్‌పై సిరాజ్ ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంది. హర్షిత్ రాణాకు తొలి వన్డేలో చోటు దక్కకపోవచ్చు.తొలి వన్డేకు టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్:రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ

# పెర్త్‌లో చరిత్ర సృష్టించనున్న రోహిత్



భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు చేరుకుంది. అక్టోబర్ 19 నుంచి ఈ పర్యటన ప్రారంభమవుతుంది. అదే రోజు పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ జరగనుంది. అయితే, ఆస్ట్రేలియాపై పర్త్‌లో జరగబోయే ఈ తొలి వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ బరిలోకి దిగితే, ఒక అరుదైన చరిత్రను సృష్టించబోతున్నాడు. భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా అక్టోబర్ 19న పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరగబోయే తొలి వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి కానుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటే, అది అతనికి 500వ అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది. 2007లో అరంగేట్రం చేసినప్పటి నుంచి రోహిత్ 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ అరుదైన మైలురాయిని అందుకోవడానికి రోహిత్ కేవలం ఒక మ్యాచ్ దూరంలో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 500 మ్యాచ్‌లు ఆడిన ఐదో భారతీయ ఆటగాడిగా రోహిత్ శర్మ చరిత్ర సృష్టించబోతున్నాడు. ఇప్పటివరకు కేవలం నలుగురు భారత దిగ్గజాలు మాత్రమే ఈ ఘనతను సాధించారు. వారిలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ (664 మ్యాచ్‌లు), రన్ మెషీన్ విరాట్ కోహ్లీ (550 మ్యాచ్‌లు), కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోని (535 మ్యాచ్‌లు), మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ (504 మ్యాచ్‌లు). ఈ జాబితాలో చేరడం ద్వారా రోహిత్.. భారత క్రికెట్ చరిత్రలో తన స్థానాన్ని మరింత పదిలపరుచుకోనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా 500 లేదా అంతకంటే ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన 10 మంది ఆటగాళ్లలో రోహిత్ శర్మ ఇప్పుడు 11వ ఆటగాడిగా చేరనున్నారు. ఈ జాబితాలో నలుగురు భారతీయ క్రికెటర్లతో పాటు, శ్రీలంకకు చెందిన దిగ్గజాలు మాహేల జయవర్ధనే (652), కుమార్ సంగక్కర (594), సనత్ జయసూర్య (586), ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ (560), పాకిస్తాన్ షాహిద్ అఫ్రిది (524), దక్షిణాఫ్రికాకు చెందిన జాక్వెస్ కలిస్ (519) ఉన్నారు. ఈ క్లబ్‌లో శ్రీలంక నుంచి అత్యధికంగా ముగ్గురు ఆటగాళ్లు ఉండగా, భారత్ నుంచి ఐదో ఆటగాడిగా రోహిత్ స్థానం దక్కించుకోనున్నాడు. తన 500వ మ్యాచ్ ఆడటానికి ముందు రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌లో గణాంకాలు చాలా పవర్ఫుల్‌గా ఉన్నాయి. ఇప్పటివరకు 499 మ్యాచ్‌లలో అన్ని ఫార్మాట్లలో కలిపి మొత్తం 50 సెంచరీలతో 19,700 పరుగులు చేశాడు.

# అటు భారత మహిళల జట్టు..

**• ఇటు భారత పురుషుల జట్టు**


**• ఒక్కరోజే ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లు!**




భారత్‌లో క్రికెట్‌కు ఉండే క్రేజ్ వేరు. టీమ్ఇండియా మ్యాచ్ ఏదైనా వీకెండ్‌లో వస్తుందంటే ఆ మజా వేరుగా ఉంటుంది. అలాంటిది ఒక్క ఆదివారమే టీమ్ఇండియా రెండు వన్డే మ్యాచ్‌లు ఆడడం చూస్తే. ఇంకేముంది ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషిగా ఉంటారు. ఇప్పుడు క్రికెట్ లవర్స్‌కు అలాంటి ఆదివారమే రానుంది. అక్టోబర్ 19న ఫ్యాన్స్‌కు రెండు భారీ మ్యాచ్‌లు చూసే అవకాశం కలగనుంది. దీంతో దీపావళి పండగకు ముందే సండే డబుల్ ధమాకా ఉండనుంది.ఈ ఆదివారం (అక్టోబర్ 19న) భారత పురుషుల జట్టు ఆస్ట్రేలియా పర్యటనను ఆరంభించనుంది. ఈ టూర్‌లో భాగంగా ఆదివారం తొలి వన్డేలో ఇరుజట్లు తలపడనున్నాయి. పెర్త్‌లోని ఆప్టస్ క్రికెట్ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. ఉదయం 9:00 గంటలకు ఆట ప్రారంభమవుతుంది. భారత్ వన్డేల్లో తొలిసారి యంగ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో అంతర్జాతీయ మ్యాచ్ అడనుంది. అటు ఆస్ట్రేలియా కూడా బలమైన జట్టుతోనే టీమ్ఇండియాను ఢీ కొట్టనుంది. మిచెల్ మార్ష్ నాయకత్వంలోని ఆసీస్ యువ పేసర్లగా బలంగా కనిపిస్తుంది. దీంతో మైదానంలో హోరాహోరీ పోటీ ఖాయంగా కనిపిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా టీమ్ఇండియా సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌లో బరిలో దిగనున్నారు. దీంతో ఫ్యాన్స్ అందరూ ఈ మ్యాచ్ కోసం ఆత్రుకగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు, భారత మహిళల జట్టు వన్డే వరల్డ్‌కప్‌లో మరో పోరుకు సిద్ధమైంది. పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న ఇంగ్లాండ్‌తో భారత్ మహిళల జట్టు ఆదివారం ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3:00 గంటలకు మధ్యప్రదేశ్ ఇందౌర్‌లోని హోల్కర్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఇందులో హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత్ రెడీ అవుతుండగా, నాట్ సీవర్ నాయకత్వంలో ఇంగ్లాండ్ బరిలో దిగనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సెమీస్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో మహిళల మ్యాచ్‌పైనా ఫుల్ బజ్ ఉంది. ఇలా రానున్న ఆదివారం ఒకే రోజు టీమ్ఇండియా పురుషుల, మహిళల జట్లు

# అభిషేక్ శర్మ, స్మృతి మంధానకు అరుదైన అవార్డ్!





టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధానకు అరుదైన ఐసీసీ అవార్డ్ దక్కింది. సెప్టెంబర్ నెలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఈ ఇద్దరి ఆటగాళ్లకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ వరించింది. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన విషయం తెలిసిందే.ఈ టోర్నీలో 7 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ శర్మ 200 స్ట్రైక్‌రేట్, 44.58 సగటుతో 314 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ అందుకున్నాడు. అతని విధ్వంసంతో ఈ టోర్నీలో టీమిండియా ఏకపక్ష విజయాలు నమోదు చేసి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ రేటింగ్ పాయింట్స్ సొంతం చేసుకున్న అభిషేక్ శర్మ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా కూడా కొనసాగుతున్నాడు. ఈ ప్రదర్శనతో అభిషేక్ శర్మ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్‌కు నామినేట్ అయ్యాడు. అతనితో పాటు ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ కూడా ఈ అవార్డ్ రేసులో నిలిచాడు. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో రాణించిన జింబాబ్వే ప్లేయర్ బ్రియాన్ బెన్నెట్ కూడా పోటీ పడగా.. అభిషేక్ శర్మకే ఈ అవార్డ్ వరించింది. అభిషేక్ శర్మ కెరీర్‌లో ఇదే తొలి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ కావడం గమనార్హం. ఈ అవార్డ్ గెలుచుకోవడంపై అభిషేక్ శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. 'ఈ ఐసీసీ అవార్డ్ గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. కీలకమైన మ్యాచ్‌లు గెలిపించినందుకు ఈ అవార్డు దక్కడం మరింత ఆనందంగా ఉంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల నుంచి కూడా విజయాలను అందుకునే జట్టులో భాగంగా ఉన్నందుకు గర్వంగా ఉంది. టీ20 ఫార్మాట్‌లో ఇటీవల మేం సాధించిన విజయాలు.. మా టీమ్ కల్చర్, పాజిటివ్ మైండ్ సెట్‌కు ప్రతిబింబం.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మంధాన అద్భుత ప్రదర్శన కనబర్చింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 58, 117, 125 పరుగులతో సత్తా చాటింది. మూడు మ్యాచ్‌ల్లో 77 సగటుతో 308 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో మంధాన 50 బంతుల్లోనే సెంచరీ బాది ఆకట్టుకుంది. మంధానతో పాటు సౌతాఫ్రికా బ్యాటర్ టాజ్మిన్ బ్రిట్స్, పాకిస్థాన్ ప్లేయర్ సిద్రా అమిన్ ఈ అవార్డ్ రేసులో నిలవగా మంధాననే వరించింది. ఈ అవార్డు తనకు ప్రోత్సాహకం వంటిదని మంధాన తెలిపింది. ఇలాంటి అవార్డులు తన ఆట మరింత మెరుగయ్యేందుకు ఉపయోగపడుతాయని చెప్పింది.

## భారత జూనియర్ హాకీ టీమ్ 2-4 తేడాతో ఓటమి

**- రోహిత్, అర్ష్‌దీప్ పోరాటం వృథా..**

జూనియర్ హాకీ టోర్నీ సుల్తాన్ ఆఫ్ జోహర్ కప్ 2025లో భారత్‌కు మరో పరాజయం ఎదురైంది. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జూనియర్ హాకీ టీమ్ 2-4 తేడాతో ఓటమి పాలైంది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో టీమిండియాకు ఇది రెండో పరాజయం .భారత్ తరఫున కెప్టెన్ రోహిత్(22వ నిమిషం), అర్ష్‌దీప్ సింగ్(60వ నిమిషం) గోల్స్ చేశారు. ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ స్ప్రౌల్ (39వ నిమిషం, 42వ నిమిషం), ఆండ్రూ పాట్రిక్ (40వ నిమిషం), కెప్టెన్ డిలన్ డౌనీ (51వ నిమిషం) గోల్స్ సాధిం చారు.మ్యాచ్ తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు హోరా హోరీగా తలపడటంతో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. రెండో క్వార్టర్ ప్రారంభమైన కాసేపటికే టీమిండియాకు పెనాల్టీ కార్నర్ లభించింది. ఈ అవకాశాన్ని భారత కెప్టెన్ రోహిత్ గోల్‌గా మలి చాడు. ఆ వెంటనే 25వ నిమిషంలో అమిర్ అలీ గోల్ కోసం ప్రయత్నం చేయగా.. ఆస్ట్రేలియా గోల్ కీపర్ అడ్డుకున్నాడు. మూడో క్వార్టర్‌లో ఆసీస్ వరుగా మూడు గోల్స్ నమోదు చేసి పైచేయి సాధిం చింది.39వ నిమిషంలో అద్భుతమైన మూవ్‌తో ఆస్కార్ స్ప్రౌల్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు.

TO-DAY TELANGANA
టుడే తెలంగాణ

# తిలక్ వర్మ కటౌట్ తో మెగాస్టార్ బిగ్ సర్‌ప్రైజ్

షూటింగ్ సెట్ అంటే లైట్స్, కెమెరా, యాక్షన్ అనే హడావుడి ఉంటుంది. కానీ, 'మన శంకర వరప్రసాద్ గారు' సెట్‌లో ఆ రోజు సీన్ రివర్స్ అయింది. సినిమా హంగామాను పక్కనపెట్టి, క్రికెట్ ఫీవర్ నడిచింది. దానికి కారణం, మెగాస్టార్ చిరంజీవి ఇండియన్ యంగ్ క్రికెట్ సెన్సేషన్ తిలక్ వర్మకు ఇచ్చిన స్వీట్ సర్‌ప్రైజ్. ఇది చూశాక, చిరును ఎందుకు 'బాస్' అంటారో మరోసారి క్లియర్‌గా అర్థమైంది. ఇది కేవలం ఒక అభినందన కాదు, ఒక లెజెండ్ చూపించిన క్లాస్. చిరంజీవి ఎప్పుడూ కూడా టాలెంట్ ఉన్న వారికి తనదైన మద్దతు ఇస్తుంటారు. అవసరమైతే వారు మరో రేంజ్ కు వెళ్లేలా సపోర్ట్ చేస్తారు. ఇక ఆసియా కప్‌లో పాక్‌పై తిలక్ వర్మ ఆడిన ఇన్నింగ్స్‌కు దేశం మొత్తం ఫిదా అయిన విషయం తెలిసిందే. ఇక మెగాస్టార్ కూడా తిలక్ ఆటపై ఇదివరకే ప్రశంసలు కురిపించారు. ఇక ఆ కుర్రాడిని తన సెట్‌కు పిలిచి, పర్సనల్‌గా అభినందించాలని ఫిక్స్ అయ్యారు. ఇది కేవలం క్రీడలను గౌరవించడమే కాదు, కరెక్ట్ టైమ్‌లో కరెక్ట్ టాలెంట్‌ను గుర్తించి ఇచ్చే మెగా కిక్. సెట్‌లోకి తిలక్ ఎంటర్ అవ్వగానే, మొత్తం వైబ్ మారిపోయింది. చిరు అతన్ని ఎంతో ఆప్యాయంగా పలకరించి, శాలువాతో సత్కరించారు. అసలు సిసలైన మూమెంట్ అప్పుడు వచ్చింది. తిలక్ కెరీర్‌కే హైలైట్‌గా నిలిచే విన్నింగ్ షాట్‌ను ఒక మైండ్‌బ్లోయింగ్ పెయింటింగ్‌గా మార్చి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ తర్వాత కేక్ కటింగ్, నయనతార, అనిల్ రావిపూడి, నిర్మాతల అప్లాజ్.. ఆ మూమెంట్ నెక్స్ట్ లెవెల్. ఈ సర్‌ప్రైజ్ తిలక్ వర్మకు ఎలాంటి బూస్ట్ ఇస్తుందో మాటల్లో చెప్పలేం. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు ఏకంగా మెగాస్టార్ నుంచి ఇలాంటి రెస్పెక్ట్ దొరకడం అంటే, అది అతని కాన్ఫిడెన్స్‌ను స్కై లెవెల్‌కి తీసుకెళ్తుంది. ఇది అతని పర్ఫార్మెన్స్‌పై ఖచ్చితంగా పాజిటివ్ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇక తిలక్ వర్మను మెగాస్టార్ ఇదివరకే కలిశారు. గతంలో టీ20



వరల్డ్ కప్ ఫైనల్స్ లో కూడా పక్కనే కూర్చుని అతనితో మ్యాచ్ చూశారు. ఇక మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతికి రిలీజ్ కానుంది. ఫ్యాన్స్‌కు కావాల్సిన వింటేజ్ చిరును, ఆయన మార్క్ కామెడీ టైమింగ్‌ను, గ్రేస్‌ను ఈ సినిమాలో పక్కాగా చూపిస్తానని అనిల్ రావిపూడి మాటిచ్చాడు. దానికి శాంపిల్‌గా వచ్చిన 'మీసాల పిల్ల' పాట ఇప్పటికే యూట్యూబ్‌లో నేషనల్ వైడ్ సెన్సేషన్ క్రియేట్ చేసి, సినిమాపై అంచనాలను స్కై లెవెల్‌కి తీసుకెళ్లింది. సుస్మిత కొణిదెల, సాహు గారపాటి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా వెంకటేష్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు.



# పెద్ది ఆ ఛాన్స్ ఇవ్వొద్దంటున్న చరణ్..!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్దితో పెద్ద టార్గెట్ నే పెట్టుకున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమాలో చరణ్ కి జతగా జాన్వి కపూర్ నటిస్తుంది. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు పెద్దితో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తుంది. దేవర ఎన్టీఆర్ ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసినా కూడా జాన్వి కపూర్ పోర్షన్ మాత్రం ఆమెకు ఏమాత్రం యూజ్ అవ్వలేదు. అందుకే అమ్మడు పెద్ది మీద చాలా హోప్స్ తో ఉంది. బుచ్చి బాబుకి చరణ్ రూల్స్.. ఐతే పెద్ది సినిమా విషయంలో బుచ్చి బాబుకి చరణ్ కొన్ని రూల్స్ ని పెట్టాడట. సినిమా అనుకున్న విధంగా చేసేలా కంఫర్ట్ జోన్ సిద్ధం చేసిన చరణ్ సినిమా బాగా వస్తుందని మధ్యలో ఆపేసి రెండో పార్ట్ కూడా చేద్దామని ప్లానింగ్ వద్దని అన్నాడట. బుచ్చి బాబుకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన చరణ్ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో ఒక సినిమాగానే ముగించమని చెప్పాడట. ఈమధ్య పాన్ ఇండియా సినిమాల్లో రెండు భాగాలు అన్నది ప్యాషన్ అయ్యింది. ఐతే అందులో కొన్ని పార్ట్ 2 కావాల్సిందే అనిపించేలా ఉండగా మరికొన్ని మాత్రం అసలు ఈ సినిమా రెండు భాగాలు అవసరమా అన్నట్టు ఉంటున్నాయి. అందుకే అలాంటి రిస్క్ తీసుకోకుండా పెద్ది సినిమాను పార్ట్ 1 అండ్ 2 అనేలా కాకుండా ఒకే సినిమాగా తెరకెక్కించాలని చెప్పాడట. చరణ్ సజెషన్స్ ని బుచ్చి బాబు కూడా చాలా పాజిటివ్ గా రిసీవ్ చేసుకున్నాడని తెలుస్తుంది. స్టార్ సినిమాలు రెండు భాగాలు.. బుచ్చి బాబు చరణ్ ఈ కాంబోలో వస్తున్న పెద్ది మరోసారి చరణ్ స్టామినా ఏంటో తెలిసేలా చేస్తుందని అంటున్నారు. సినిమాకు రెహమాన్ ఇస్తున్న మ్యూజిక్ కూడా సినిమా రేంజ్ పెంచేస్తాయని అంటున్నారు. సో పెద్ది ప్లానింగ్ చూస్తే చరణ్ రేంజ్ మరోసారి గ్లోబల్ రేంజ్ రీచ్ అయ్యేలా వస్తుందనిపిస్తుంది.

# తెలుగు బిగ్ బాస్ రియాల్టీ షోపై పోలీసులకు ఫిర్యాదు




తెలుగులో ప్రసారమవుతున్న ప్రముఖ రియాలిటీ షో 'బిగ్ బాస్' మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఈ కార్యక్రమం అశ్లీలతను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది.

సిద్దిపేటకు చెందిన కమ్మరి శ్రీనివాస్, బి. రవీందర్ రెడ్డి అనే ఇద్దరు యువకులు ఈ ఫిర్యాదు చేశారు. బిగ్ బాస్ షోలో ప్రసారమయ్యే కంటెంట్ కుటుంబంతో కలిసి చూసేలా లేదని, యువతపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ షో ద్వారా సమాజానికి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని వారు ఆరోపించారు.

గతంలోనూ బిగ్ బాస్ షోపై పలు సందర్భాల్లో విమర్శలు వచ్చాయి. అయితే, నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# మీరూ సినిమా మీదే బతుకుతున్నారు..

## 'బుక్ మై షో'పై బన్నీ వాసు ఆగ్రహం



ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ సంస్థ 'బుక్ మై షో'పై టాలీవుడ్ నిర్మాత బన్నీ వాసు సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా టికెట్లు అమ్మే యాప్‌లో అసలు రేటింగ్స్ ఎందుకు పెడుతున్నారంటూ ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. ఈ విధానం వల్ల సినీ పరిశ్రమకు నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, సినిమాలకు సంబంధించి ఇప్పటికే జర్నలిస్టులు విశ్లేషణాత్మక రివ్యూలు ఇస్తున్నారని, అలాంటప్పుడు ప్రేక్షకులు ఇచ్చే రేటింగ్స్‌తో ప్రత్యేకంగా ప్రయోజనం ఏంటని ఆయన నిలదీశారు. టికెట్ కొనుగోలు చేసే సమయంలోనే ఒక సినిమా బాగుంది, బాగాలేదు అని రేటింగ్ ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. "'మీరు కూడా సినిమా మీదే ఆధారపడి వ్యాపారం చేస్తున్నారు కదా? ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి' అంటూ బుక్ మై షో యాజమాన్యాన్ని ఆయన హెచ్చరించారు. ఈ రేటింగ్స్ కారణంగా సినిమా నిర్మాత నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బన్నీ వాసు చేసిన ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# సంయుక్త 'బ్లాక్ గోల్డ్' కథ ..!



మలయాళి ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో దాదాపు అర డజను తెలుగు సినిమాలు ఉండటం విశేషం. కేవలం తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా ఇతర భాషల సినిమాలను సైతం ఈమె చేస్తోంది. సంయుక్త మీనన్ చివరగా 2023లో డెవిల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత ఏడాది లవ్ మీ సినిమాలో నటించినప్పటికీ అది గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే. అంటే దాదాపు రెండేళ్లుగా సంయుక్త మీనన్ నటించిన సినిమాలు రాలేదని చెప్పాలి. ఆ గ్యాప్‌ను బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సంయుక్త మీనన్ ఫిల్ చేసే విధంగా వరుస సినిమాలకు కమిట్ అయింది. ప్రస్తుతం ఈమె చేతిలో అఖండ 2, స్వయంభూ సినిమాలు ఉన్నాయి. ఇవి కాకుండా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న సినిమాను కూడా సంయుక్త చేస్తుంది. యోగి దర్శకత్వంలో సంయుక్త మీనన్ తెలుగులో ఈమె కొత్తగా యోగి దర్శకత్వంలో ఒక సినిమాకు కమిట్ అయింది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన చింతకాయల రవి సినిమాకు దర్శకత్వం వహించిన యోగి మళ్లీ ఇన్నాళ్లకు ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా సంయుక్త మీనన్ నటిస్తుంది.

ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిందని, దాదాపుగా సగం షూటింగ్ పూర్తి అయిందనే వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుంచి అధికారికంగా ప్రకటన రాలేదు. తాజాగా ఈ సినిమాకు బ్లాక్ గోల్డ్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. టైటిల్‌కి తగ్గట్లుగా ఈ సినిమా కథాంశం ఉంటుందని, సినిమాకు ఈ టైటిల్ సరైన నిర్ణయం అంటూ చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట. అందుకే ఈ టైటిల్ విషయంలో మేకర్స్ తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. బ్లాక్ గోల్డ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్ చాలా విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సంయుక్త ఇప్పటి వరకు పోషించిన పాత్రలతో పోల్చితే ఈ సినిమాలోని పాత్ర చాలా విభిన్నంగా, వైవిధ్యభరితంగా ఉంటుందని అంటున్నారు. పైగా సంయుక్త మీనన్ గతంలో ఎప్పుడూ లేని విధంగా చాలా బలమైన పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. కేవలం తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధంగా ఈ లేడీ ఓరియంటెడ్ మూవీ ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. బ్లాక్ గోల్డ్ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లేదా అంతకంటే ముందే వచ్చే అవకాశాలు ఉన్నాయి.